ప్రజాశక్తి
మంగళవారం 02 జులై 2024 5 కర్నూలు





ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో డాక్టర్ డే సందర్భంగా కేక్ కట్ చేస్తున్న డాక్టర్ సి .ప్రభాకర్‌రెడ్డి, ఇతర వైద్యులు

సాఫీగా పింఛన్ల పంపిణీ

- కాస్త సతాయించిన సర్వర్- జిల్లాలో 91.97 శాతం పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ జిల్లాలో సోమవారం సాఫీగా సాగింది. కొన్ని ప్రాంతాల్లో సర్వర్ కాస్త సతాయించింది. రాత్రి ఏడు గంటల సమయానికి జిల్లా వ్యాప్తంగా 91.97 శాతం మందికి పింఛన్ పంపిణీ పూర్తయింది. జిల్లాలో 2,45,229 మంది పింఛన్‌దారులు ఉండగా 2,25,534 మందికి పింఛన్ మొత్తాన్ని అందజేశారు. ఉదయం ఆరు గంటల నుంచే సచివాలయ సిబ్బంది పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా ఉదయం 8 గంటల నుంచి 8.30 గంటల వరకూ అరగంట పాటు సర్వర్ మొరాయించింది. పత్తికొండ మండలంలో రెండు గంటల పాటు సర్వర్ రాలేదు. దీంతో పింఛన్‌దారులు, పంపిణీ సిబ్బంది సర్వర్ కోసం వేచి చూడాల్సి వచ్చింది. తొలి రోజు జిల్లాలో అత్యధికంగా గూడూరు మండలంలో 98.04 శాతం మందికి, అత్యల్పంగా కౌతాళం మండలంలో 81.78 శాతం మందికి పింఛన్ మొత్తాన్ని అందజేశారు.



కర్నూలు నగరంలో పింఛను పంపిణీ చేస్తున్న కలెక్టర్ పి.రంజిత్‌బాష , కమిషనర్ భార్గవ్‌తేజ

పండుగలా పింఛన్ పంపిణీ కార్యక్రమం

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ పథకం కింద జిల్లాలో ఈనెల ఒకటన అర్హులైన 2,45,229 మంది వివిధ రకాల పింఛన్ లబ్ధిదారులకు రూ.167.35 కోట్లు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. పండుగ వాతావరణంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. సోమవారం కర్నూలు బుధవారపేట లోని ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పథకం కింద అర్హులైన లక్ష్మీదేవి, రంగస్వామి, నాగమ్మలకు వృద్ధాప్య పింఛన్లు ప్రమీలమ్మ, రామేశ్వరిలకు, వితంతవు పెన్షన్లను ఇంటి వద్దకే వెళ్లి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ 100 శాతం పింఛన్ పంపిణీ ఈరోజే పూర్తి చేసే విధంగా అధికారులకు దిశానిర్దేశం చేశారనికలెక్టర్ పేర్కొన్నారు. మొత్తం నాలుగు రకాల క్యాటగిరీల పింఛనుదారులలో, 11 సబ్ క్యాటగిరీలకు చెందిన పింఛన్ దారులకు మొత్తం రూ.7000 అంటే జులై మాసానికి సంబంధించి రూ.4000 , ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు సంబంధించి నెలకు రూ.1000 చొప్పున బకాయిలు మొత్తం రూ.7000 లు పంపిణీ చేస్తున్నామన్నారు. మిగిలిన క్యాటగిరీలకు ప్రభుత్వం పెంచిన విధంగానే నగదును పంపిణీ చేస్తున్నమని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి సచివాలయం సిబ్బందితో పింఛన్లను పంపిణీ చేస్తున్నామని, నగదు పంపిణీతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రాసిన సందేశం లేఖను కూడా లబ్ధిదారులకు అందజేసే విధంగా సచివాలయం సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. మండలాలలో పింఛన్లు పంపిణీ ప్రక్రియను పర్యవేక్షణ చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే మండలాల ఎంపిడిఒలకు ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యులకు భరోసా సామాజిక పింఛన్లు : ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

కర్నూలు హాస్పిటల్ : పాణ్యం నియోజకవర్గంలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి లాంచనంగా ప్రారంభించారు. లబ్ధి దారుల కళ్ళల్లో ఆనందం సిఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలభిషేఖం చేశారు. కల్లూరు అర్బన్19, 26, 36,37, 41 వార్డులలో కల్లూరు మండలం పర్ల, ఉలిందకొండ , తడకణపల్లే గ్రామాల్లో టిడిపి,బిజెపి, జనసేనా పార్టీ ముఖ్య నాయకులతో కలిసి లబ్ధి దారుల ఇంటికి వెళ్లి స్వయంగా ఎమ్మెల్యే పంపిణీ చేశారు. రూ 4 వెలతో పాటు ఏప్రిల్ నుంచి మూడు నెలలు కలిపి మొత్తం రూ.7 వేలు నగదును అందజేశారు. కార్యక్రమంలో పర్ల ఎంపిటిసి మేకల శేషన్న, తడకనపల్లె సర్పంచి సహారా బి, టిడిపి మండల అధ్యక్షులు రామాంజనేయులు, తెలుగు యువత పాణ్యం ప్రధాన కార్యదర్శి గంగాధర్ గౌడ్, తెలుగు మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ. తదితరులు పాల్గొన్నారు.

ఇది పేదల ప్రభుత్వం ఎమ్మెల్యేకెఇ

తుగ్గలి : టిడిపి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పత్తికొండ ఎమ్మెల్యేకెఇ.శ్యామ్ కుమార్ అన్నారు. సోమవారం మండలం పరిధిలోని జొన్నగిరి, తుగ్గలిలో ఆయన వివిధ రకాల పెన్షన్లను పంపిణీ చేశారు. కెఇ. శ్యామ్ కుమార్ మాట్లాడుతూ పింఛన్దారులకు ఇచ్చిన హామీని నెరవేర్చామన్నారు. టిడిపి ప్రభుత్వంలో రూ.4 వేలకు పెంచామన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి, టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటపతి, మాజీ ఎంపిపి గురుస్వామి, మాజీ ఎంపిపి విజయ్ భాస్కర్, రంగా శాలివాహన, టిడిపి మండల కమిటీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, సర్పంచులు రవికుమార్, ఓబులేసు, రాముల విజయ్ పాల్గొన్నారు.



పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యేకెఇ.శ్యాంబాబు

కర్నూలు క్రైమ్: ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పెన్షన్ను పెంచి అమలుచేసి మాట నిలుపుకున్నారని కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బిసి సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, 31వ యూనిట్ ఇంచార్జ్ పాలకవీటి విజయ్ కుమార్ అన్నారు. సోమవారం ఎన్‌టిఆర్ భరోసాపింఛన్ అమలులో భాగంగా ఇంటి వద్దకు వెళ్లి నేరుగా లబ్ధిదారులను కలిసి రూ.7,000 పెన్షన్ నగదును సచివాలయ సిబ్బందితో కలిసి అందజేశామన్నారు.

గూడూరు: గూడూరు గ్రామంలో మాజీ వైస్ చైర్మన్ రామాంజనేయులు గూడూరు మండల టిడిపి నాయకులు గజేంద్ర గోపాల్ మాజీ కౌన్సిలర్ కోడుమూరు శేషావలి బుడగజంగాల వార్డులలో పింఛన్లను పంపిణీ చేశారు. రూ.4000తో గత మూడు నెలల రూ.వెయ్యి కలిపి రూ. 7000 పంపిణీ చేయడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

93.57 శాతం పింఛన్ పంపిణీ పూర్తి

కర్నూలు కార్పొరేషన్: కర్నూలు నగరంలో ఎన్‌టిఆర్ పింఛన్ల పంపిణీ 93.57 శాతం పంపిణీ పూర్తి చేసినట్లు కమిషనర్ ఎ.భార్గవ్ తేజ స్పష్టం చేశారు. 33,751 వేల మంది లబ్ధిదారులు ఉండగా, సోమవారం సాయంత్రం 06:00 గంటల వరకు 31,581 మంది లబ్ధిదారులకు రూ.21,70,98,500 కోట్ల నగదును పంపిణీ చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు. కొందరు పింఛనుదారులు అందుబాటులో లేకపోవడం, సాంకేతిక సమస్యల కారణంగా పూర్తి స్థాయిలో పంపిణీ జరగలేదన్నారు. మంగళవారం పింఛన్ పంపిణీ 100శాతం పూర్తి చేస్తామని కమిషనర్ వెల్లడించారు. పక్కా ప్రణాళికతో అద్భుతంగా పంపిణీ కార్యక్రమాన్ని 93.57 శాతం పూర్తి చేశామని, ఇందుకుగాను నగరపాలక ఉద్యోగులకు, సచివాలయ కార్యదర్శులకు కమిషనర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి

జిజిహెచ్‌లో ఘనంగా డాక్టర్స్‌డే

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ సి ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంత్రి కాన్ఫరెన్స్ హాల్‌లో డాక్టర్స్ డే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సి ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంత్రి కాన్ఫరెన్స్ హాలులో డాక్టర్స్ డే సెలబ్రేషన్స్ పురస్కరించుకొని కేక్ కట్ చేసి పలువురు వైద్యులు , ఆసుపత్రి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రిలోని డాక్టర్స్ డే సెలబ్రేషన్ జరుపుకోవడం చాలా శుభ పరిణామం అని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది సమయ పాలనలో ఉండాలని , ఆసుపత్రి సిబ్బంది 90 శాతం సిబ్బంది పనితీరు మెరుగుపడిందని , ఆసుపత్రి సిబ్బంది 10 శాతం ఇంకా ఇంప్రూవ్ చేసుకోవాలన్నారు. ప్రజలు ఇచ్చే టాక్స్ ద్వారా మనకు జీతాలు అందుతాయి వారికి సరైన న్యాయం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రిలో లేడీస్ స్టాఫ్‌కు డైనింగ్ రూం, వాష్ రూమ్ కావాలని వారు అడిగారని అన్నారు. అనంతరం దానికి సానుకూలంగా స్పందిస్తూ త్వరలో అందుబాటులో తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఆసుపత్రిలో ప్రతి ఒక్కరు అంకిత భావంతో పని చేయాలని సిబ్బందికి సూచించారు. ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఎఆర్ఎంఒ డాక్టర్ వెంకట రమణ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డాక్టర్ శివబాల నగాంజన్, అడ్మిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసులు, అకౌంటెంట్, కుమారస్వామి, నర్సింగ్ సూపరింటెండెంట్, ఎస్‌పి సావిత్రి బాయి, ఆసుపత్రి సిబ్బంది చిరంజీవి, రాజశేఖర్ పాల్గొన్నారు.



మైపర్‌లో గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న అతిథులు , విద్యార్థులు

అంకిత భావంతో సమాజ సేవ చేయాలి

ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇసి మెంబర్ ఎం. వెంకట రమణ

మైపర్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

కర్నూలు కలెక్టరేట్ : ఫార్మసీ విద్యను పూర్తి చేసిన వారు సమాజ సేవకు అంకితం కావాలని , తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తేవాలని ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇసి మెంబర్ ఎం. వెంకట రమణ సూచించారు. ఫార్మసీ విద్యకు సమాజంలో ప్రస్తుతం మంచి గుర్తింపు ఉందన్నారు. కర్నూలు నగరంలోని ఏ క్యాంపు మైపర్ ఫార్మసీ కళాశాలలో జార్జ్ గ్రూపు సంస్థల కో ఫౌండర్ చెరుకూరి తెరిసమ్మ 88వ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం మూడవ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఆధ్వర్యంలో అధ్యాపకులు విద్యార్థులు తెరిసమ్మకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇసి మెంబర్ ఎం. వెంకట రమణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లు అందజేశారు. పైపర్‌లో ర్యాంకులు సాధించిన 15 మందికి సర్టిఫికెట్ ప్రదానం చేశారు. విద్యార్థులకు ఫార్మసీ విద్యకు ఉండే ప్రాధాన్యతను వివరించారు. మరో అతిథి కర్నూలు మెడికల్ కళశాల వైఎస్ ప్రిన్సిపల్ ,ఫోరెన్సిక్ అండ్ టాక్స్ డాక్టర్ సాయి సుధీర్ విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ స్టెల్లా సతీష్ , ప్రిన్సిపాల్ డాక్టర్ జె.రవి కుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాసర్ల సురేష్, అకాడమిక్ డీన్ డాక్టర్ రాజ్ కుమార్, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి ప్రచురించిన డాక్టర్స్‌డే ప్రత్యేక అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ, ప్రజాశక్తి ఎడిసన్ ఇన్‌చార్జి పానుగంటి చంద్రయ్య, ఎం.రాజు, ఎల్లాగౌడ్,. జె. నవీన్, రాకేష్

సమస్యల పరిష్కారానికి గడువు దాటొద్దు

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న జి.రామకృష్ణ

ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్ణీత గడువు దాటకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా నలుమూల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతులను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను వేగవంతంగా నాణ్యమైన రీతిలో పరిష్కరించాలన్నారు. వచ్చిన అర్జీలను కూడా గడువులోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఒ మధుసూదన్ రావు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు మండలంలోని బి తాండ్రపాడు నుండి గార్గేయపురం వరకు నేషనల్ హైవే రోడ్డు లో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందజేసిన ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. తక్కువ నష్టపరిహారం ఇవ్వడంతో రైతులందరూ ఉమ్మడిగా కలెక్టర్ దగ్గర దరఖాస్తు చేసుకోగా అవార్డుపైన 20 శాతం పెంచుతూ తీర్పునిచ్చారన్నారు. 20శాతం డబ్బులు తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యకు వినతిపత్రం సమర్పించారు. బాధిత రైతులు శేఖర్, వెంకటేశ్వర్లు, ఖాజా తదితరులు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు. జి.రామకృష్ణ మాట్లాడుతూ ఎంతో విలువైన భూమిని ఏమాత్రం ప్రొసీజర్ పాటించకుండా ల్యాండ్ అక్విజేషన్ చేసి నాడు ఉన్నటువంటి అధికారులు రైతులకు చాలా అన్యాయం చేశారన్నారు. నూతనపల్లి రుద్రవరం తదితర గ్రామాలలో సారవంతమైన భూములు బోర్లు ఉన్న భూములు ఉన్నాయని తెలిపారు. జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ పెంచిన 20 శాతాన్ని రైతుల ఖాతాల్లో వెంటనే వేయడం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రిజిస్ట్రార్ గా వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ యూనివర్సిటీ ఇన్చార్జ్ రిజిస్టర్ గా పి వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలను స్వీకరించారు. వర్సిటీలోని రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలను తీసుకున్న అనంతరం పలువురు ప్రొఫెసర్లు బోధనేతర సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు. వర్సిటీలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ గా విధులను నిర్వహిస్తున్న ఆయన ఇప్పటినుండి అదనపు బాధ్యతలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

కొళాయిలకు కలుషిత నీరు సరఫరా

పందికోన రిజర్వాయర్ నుంచి శుద్ధి చేయని తాగునీరు

ప్రజాశక్తి- పత్తికొండ

పత్తికొండకు కలుషిత నీరు సరఫరా కావడంతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తికొండకు 21 వార్డులు గాను సుమారు 50 వేల జనాభా జీవనం సాగిస్తున్నారు. పందికోన రిజర్వాయర్ పది కిలోమీటర్ల దూరం నుండి పత్తికొండకు తాగునీరు సరఫరా చేస్తున్నారు. రిజర్వాయర్ దగ్గర మైక్రో ఫిల్టర్ చేసి ఒహెచ్ఎస్ఆర్, జిఎల్ఎస్ఆర్ సంపులకు సరఫరా చేసుకొని ప్రజలకు తాగునీరు అందిస్తారు. కొళాయిలకు కలుషితనీరు, మురుగు నీరు సరఫరా చేస్తున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలుషిత నీరు రావడంతో తాగడానికి ఇబ్బందిగా ఉంటుందని మినరల్ వాటర్ కొనలేక ,గత్యంతరం లేక కలుషిత నీరు తాగి అనారోగ్యాలకు గురవుతున్నారు. డయేరియా పత్తికొండ మండల ప్రజలను భయాందోళనకు గురిచేసింది. 160 కేసులు నమోదు కావడంతో అప్పటికప్పుడు అధికారుల అప్రమతమై ట్యాంకర్లను శుభ్రం చేసి కలుషిత నీరు రాకుండా ప్రయత్నం చేశారు. కానీ పూర్తిస్థాయిలో కలుషిత నీటిని అరికట్టలేక పోతున్నారు.

అర్ధాంతరంగా నిలిచిన మినరల్ వాటర్ ప్లాంట్

జలజీవన్ మిషన్ స్కీం కింద మూడు కోట్లతో పందికోన రిజర్వాయర్ దగ్గర పత్తికొండ ప్రజలకు మినరల్ వాటర్ సరఫరా చేయాలని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి భూమి పూజ చేశారు.కాంట్రాక్టర్లు అగ్రిమెంట్ గడువు ముగియడంతో పనులను అక్కడికక్కడే వదిలేశారు.

నీటిని శుద్ధ పరీక్ష చేసిన దాఖలు లేవు

పత్తికొండ మండలంలోని 17 గ్రామపంచాయతీ ప్రజలు బోర్ల , చేతి పంపు ద్వారా వచ్చే నీరు తాగుతున్నారు. మూడు నెలలుకోసారి బోరు నీటి, ఆరు నెలలకు చేతికి పంపు నీటి శుద్ధ పరీక్ష చేసి ప్రజలకు అందించాలి. పత్తికొండ మండలంలో నీటి శుద్ధ పరీక్ష చేసిన దాఖలు లేవు. కలుషిత నీరు వల్ల ప్రజలను అనారోగ్యాలకు గురవుతున్న పట్టించుకునే వారు లేరు.

కలుషిత నీరు రాకుండా అరికట్టాం

ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ విష్ణువర్ధన్

పత్తికొండ మండలంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు కలుషిత నీరు రాకుండా ఎప్పటికప్పుడు ఒహెచ్ఎస్ఆర్ ట్యాంకులు శుభ్రం చేసి నీటిని సరఫరా చేస్తున్నాం. సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు నీటి శుద్ధి పరీక్ష కిట్లు అందించాం.


మినరల్ వాటర్ తాగుతున్నాం.. లక్ష్మన్న

కుమ్మరి వీధి, పత్తికొండ

కొళాయిలకు కలుషితనీరు రావడంతో తాగడానికి ఇబ్బందిగా ఉంటుంది. 25 లీటర్ల మినరల్ వాటర్ కు రూ.15 చెల్లించి తాగుతున్నాం.




పందికోన రిజర్వాయర్



శుభ్రం చేయని ట్యాంకు

4న దేశ వ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు సహకరించండి

ప్రజాశక్తి- కర్నూలుకార్పొరేషన్: నీట్, యుజిసి నీట్ పరీక్ష పేపర్ లీక్‌ను నిరసిస్తూ ఈనెల 4న దేశవ్యాప్తంగా కెజి నుండి పిజి వరకు విద్యాసంస్థల బంద్ చేయాలని కర్నూలు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా ఎఐఎస్ఎఫ్ అధ్యక్షుడు సోమన్న .ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రంగప్ప, పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు రమణ నగర కార్యదర్శి పవన్ మాట్లాడుతూ వన్‌నేషన్ -వన్ ఎక్జామ్ ముసుగులో మొత్తం పరీక్ష వ్యవస్థ కుప్ప కూలిందన్నారు. విద్యార్థుల విద్యా భవిష్యత్తు ప్రమాదంలో ఉందన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ)జాతీయస్థాయి పరీక్షలను నిర్వహించడంలో విఫలమైందన్నారు. తీవ్రమైన అవకతవకలకు వ్యత్యాసాలతో జరిగిన నెట్ పీజీ పరీక్షకు బాధ్యత వహించి వాయిదా వేసింది. జూన్ 4న ప్రకటించిన నీట్ పరీక్షా ఫలితాలు పారదర్శకంగా లేవని, పేపర్ లీక్ పై ఫిర్యాదులు వెల్లువెత్తాయన్నారు. దీంతో లక్షల మంది విద్యార్థులు నష్టపోయారని, ఇటువంటి కేంద్రీకృత పరీక్షలు విద్యను ప్రైవేటీకరించడాన్ని, కోచింగ్ సెంటర్ల సంస్కృతిని పెంపొందించి, ప్రోత్సహిస్తున్నదన్నారు. ఇది అత్యంత ప్రమాదకరమని, ఉన్నత విద్య మాత్రమే కాకుండా పాఠశాల విద్యా పరిస్థితి కూడా దారుణంగా ఉందన్నారు. బిజెపి పాలనలో విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో కోత, ప్రభుత్వ పాఠశాలల సంఖ్య విపరీతంగా తగ్గిందన్నారు. నీట్ యుజిసి నెట్ పేపర్ లీకేజ్‌లకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్నారు. అదేవిధంగా ఎన్‌టిఎ సంస్థను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యాసంస్థల యాజమాన్యాలు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు విద్యార్థులు బంద్‌లో పాల్గొని, తరగతులను బహిష్కరించి ర్యాలీలలో, నిరసన కార్యక్రమాలలో పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు



బాధితుల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎస్‌పి జి.కృష్ణకాంత్

విచారించి న్యాయం చేస్తాం : ఎస్‌పి

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 76 ఫిర్యాదులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైం : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఆదేశించారు. కర్నూలు ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్‌పి జి. కృష్ణ కాంత్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో ఎస్‌పి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 76 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారించి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్‌పి హామీ ఇచ్చారు.



మాట్లాడుతున్న కల్కూక చంద్రశేఖర్

త్యాగధనుల కృషితో కర్నూలు ఆవిర్భావం

పలువురు వక్తలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : ఎంతోమంది త్యాగధనుల కృషితో కర్నూలు జిల్లా ఆవిర్భావం అయ్యిందని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. సోమవారం కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాలలో కర్నూలు జిల్లా 166వ వ్యవస్థాపక దినోత్సవాన్ని కర్నూలు జిల్లా మేధావుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివి.సుబ్రహ్మణ్య కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ మన్సూర్ రెహమాన్, డాక్టర్ కె.చంద్రశేఖర కల్కూర పాల్గొని మాట్లాడారు. ప్రథమ స్వాతంత్ర పోరాటంలో కర్నూలు జిల్లా నుండి 57 మంది ఉద్యమించారన్నారు. జిల్లాలో మూడు పోరాటాలు ఉధృతంగా సాగాయని పేర్కొన్నారు. పద్మ పురస్కారాలు ప్రకటించిన సమయంలో కర్నూలు నుండి లక్ష్మణస్వామి ఆర్కాట్ రామస్వామి మాచాని సోమప్ప అందుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్‌రెడ్డి, ఎంప్లాయిమెంట్ రెండు ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ రామయ్య, ఆంగ్ల భాష అధ్యాపకురాలు డాక్టర్ అక్తర్ భాను, తదితరులు పాల్గొన్నారు.

పండగలా పింఛన్ల పంపిణీ

- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-విలేకరులు

సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ సోమవారం జిల్లా వ్యాప్తంగా పండగలా సాగింది. ఉదయం 6 గంటలకే పింఛన్ల పంపిణీని సచివాలయ సిబ్బంది ప్రారంభించారు. ఈ పింఛన్ల పంపిణీలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు...

చిప్పగిరి : పింఛను పెంచుతానని మాట ఇచ్చి వెంటనే అమలు చేసి స్వయంగా ఒక పేదవాడి ఇంటికి ముఖ్యమంత్రి హోదాలో వెళ్లి పింఛను అందజేశారని, దేశంలో ఎవరికి లేని ఆ ఘనత చంద్రబాబుకు దక్కిందని, అందువల్లనే నేడు ప్రతి అవ్వ తాత వారి నిండు మనసుతో చంద్రబాబును ఆశీర్వదిస్తున్నారని టిడిపి ఇంచార్జి వీరభద్ర గౌడ్ తెలిపారు. సోమవారం నేమకలులో కన్వీనర్ అడ్వకేట్ రాయచూరు షేక్షావలి, టిడిపి సీనియర్ నాయకులు పాముల సన్నప్ప జిల్లా యువత మాజీ అధ్యక్షులు మేకల రవి యాదవ్, సంగాల భాస్కర్ ఆధ్వర్యంలో పెంచిన పింఛనను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు హాజరయ్యారు.

మంత్రాలయం : ఎన్నికల ముందు ఇచ్చిన హామీని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా నిలబెట్టుకన్నారని టిడిపి నియోజకవర్గ నాయకులు ఎన్ రాఘవేంద్ర రెడ్డి, నాయకులు ఎన్ రఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో రాఘవేంద్ర రెడ్డి, మాధవరం, మంత్రాలయం గ్రామాల్లో రఘునాథ్ రెడ్డిలు లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు. చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు రాకేష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, అశోక్ రెడ్డి, వరదరాజులు, ఎంపిటిసి నక్కి వెంకటేష్ పాల్గొన్నారు. స్థానిక సంత మార్కెట్, పాత ఊరు, రామచంద్ర నగర్ కాలనీలో టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.


ఆస్పరి : ఎన్నికలలో ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం పింఛన్ పెంచి అందించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కిందని ఆలూరు కూటమి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు. సోమవారం పింఛన్ల పంపిణీ చేశారు. అంతకు ముందు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వీరభద్ర గౌడ్ తనయుడు టిడిపి యువనేత గిరి మల్లేష్ గౌడ్, బిజెపి తాలూకా ఇంచార్జ్ వెంకట రాముడు, సొసైటీ మాజీ డైరెక్టర్ కృష్ణ యాదవ్, మండల కార్యదర్శి శేషాద్రి నాయుడు పాల్గొన్నారు. ఆస్పరి మండలంలో 7,270 పెన్షన్ లబ్ధిదారులు ఉండగా 6,576 మంది లబ్ధిదారులకు సాయంత్రం 7 గంటల వరకు 90.45 శాతం పెన్షన్ పంపిణీ పూర్తయినట్లు ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు.

ఆలూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వృద్దులకు, వికలాంగులకు భరోసా కల్పించేందుకు, వారి కళ్ళలో ఆనందం చూసేందుకు ఫించన్ పెంచి ఇచ్చారని టిడిపి మనేకుర్తి క్లస్టర్ ఇన్చార్జి యం.రాజశేఖర్ తెలిపారు. గ్రామంలో సచివాలయం అధికారులతో కలసి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఫించన్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిన్న రంగన్న, బంగి దేవేంద్ర, పాండు రంగ, నారాయణ, గర్జీ అయ్యలి, ఆంజనేయ(కిళ్ల), నాగరాజు పాల్గొన్నారు.

నందవరం : ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం తాను అన్నట్లుగానే అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు పింఛన్ పెంచాడని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి అన్నారు. నందవరంలో ఆయన పింఛన్ల పంపిణీ చేపట్టారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలన, అది కేవలం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు.

హాలహర్వి : మండలంలోనికామినహాళ్ గ్రామంలో టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ సీనియర్, నాయకులు పాల్ రెడ్డి ఆధ్వర్యంలో పింఛన్లను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. తాలూకా టిడిపి యువ నాయకులు గిరి మల్లేష్, సచివాలయ సిబ్బంది, బిజెపి మండల అధ్యక్షుడు బసవరాజు, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

హోళగుంద : సామాజిక పెంచినదారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని టిడిపి సీనియర్ నాయకులు చిన్న హేట చేసి గిరి, టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య, గాలి వీరభద్ర గౌడ్, బిజెపి నాయకులు చిదానంద, ప్రసాద్, తోక వెంకటేష్ మురళి తదితరులు అన్నారు. పెంచిన పింఛన్లను వారు పంపిణీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి పాలభిషేకం చేశారు.



గోనెగండ్లలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి.జయనాగేశ్వర్‌రెడ్డి

ఆదోని : పట్టణం, గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి సామాజిక భద్రత పెన్షన్లను ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి, ఆదోని ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు, టీడీపి రాష్ట్ర కార్యదర్శ నందికొట్కూరు అబ్జర్వర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఆదోని రూరల్, అర్బన్ ప్రాంతాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల క్రింద 28,969 మందికి దాదాపు రూ.20కోట్లు పంపిణీ చేస్తుండటంతో పండుగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ, నాయకులు పాల్గొన్నారు. మేదరి గేరి రోడ్డులో టిడిపి తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వ్యాపారవేత్త బత్తిని కుబేర్నాథ్ ఆధ్వర్యంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసి మాట్లాడారు.



ఆదోనిలో గుడిసే కృష్ణమ్మకు సన్మానిస్తున్న పింఛన్ దారులు

దేవనకొండ : పింఛన్ లబ్ధిదారులకు వాలంటీర్లు లేకుండానే ఇంటి వద్దకే పింఛన్లు అందించిన ఘనత టిడిపి ప్రభుత్వానికి దక్కుతుందని ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్ర గౌడ అన్నారు. దేవనకొండలో పింఛన్ల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. మాల వీధిలో పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమం లో వీరభద్ర గౌడ్ తనయుడు టిడిపి యువనేత గిరి మల్లేష్ గౌడ్, మండల టిడిపి కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీ రామ చంద్రనాయుడు, ఆస్పరి మాజీ జెడ్పిటిసి బొజ్జమ్మ, సర్పంచులు రంగ లక్ష్మి, భాస్కర్, మహేశ్వర్ రెడ్డి, చిన్న రామప్ప పాల్గొన్నారు.




చిప్పగిరిలో పింఛన్ పంపిణీ చేస్తున్న వీరభద్రగౌడ్



ఆలూరులో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎం.రాజశేఖర్

గోనెగండ్ల : మండల కేంద్రమైన గోనెగండ్లలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వరరెడ్డి స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి సోమవారం పంపిణీ చేశారు. గ్రామంలోని మొట్టి వీధి వంటయ్య దర్గా ఎస్సీ కాలనీ అచ్చుగట్ల వీధిలలో వృద్ధాప్య వితంతు పెన్షన్ల లబ్ధిదారులైన వారికి ప్రభుత్వం పెంచిన పెన్షన్ల మొత్తాన్ని ఒక్కొక్కరికి ఏడు వేల చొప్పున ఆయన పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా వృద్ధాప్య వితంతుపెన్షన్లను మూడువేల నుంచి నాలుగు వేలకు పెంచి దివ్యాంగుల పెన్షన్లను రూ.3000 నుంచి రూ.4000 పెంచి సచివాలయ సిబ్బంది ద్వారా అందజేసి మాట నిలబెట్టుకున్నామన్నారు. గోనెగండ్ల మండలంలో మొత్తం 9202 పెన్షన్లకు మొదటి రోజే 92 శాతం లబ్ధిదారులకు అందజేశామని అన్నారు.



హోళగుందలో



ఆదోనిలో పింఛన్ల పంపిణీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పార్థసారథి



ఆస్పరిలో పింఛన్ల పంపిణీ చేస్తున్న వీరభద్రగౌడ్



దేవనకొండలో పింఛన్ల పంపిణీ



పరస్పరం దాడులకు పాల్పడుతున్న తిక్కారెడ్డి, రాఘవేంద్ర రెడ్డి గ్రూపుల నాయకులు

టిడిపిలో వంట తెచ్చిన తంట

- ఆధిపత్య పోరులో ఇరు గ్రూపులు
- తిక్కారెడ్డి వర్గంపై రాఘవేంద్ర రెడ్డి వర్గీయుల దాడి

ప్రజాశక్తి - మంత్రాలయం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకం వంట ఏజెన్సీ టిడిపి వర్గాల్లో తంట తెచ్చింది. టిడిపి అధికారంలోకి రావడం వల్ల తిక్కారెడ్డి వర్గం రాఘవేంద్ర రెడ్డి వర్గీయులు వంట ఏజెన్సీ తమకంటే తమకే ఇవ్వాలని పట్టుబట్టారు. సోమవారం టిడిపి నాయకులు రాఘవేంద్ర రెడ్డి సోదరులు ఎన్ రామకృష్ణారెడ్డి తన అనుచరులతో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏజెన్సీ తమ వర్గానికి ఇవ్వాలని ప్రధానోపాధ్యాయులు హంపయ్యను కోరారు. ఇదే క్రమంలో తిక్కారెడ్డి వర్గీయులైన తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయరామిరెడ్డి, నాయకులు గణేకంటి రఘు, గణేకంటి రామకృష్ణ, వనికె నాగరాజు పాఠశాల ఆవరణం చేరుకొని గత టిడిపి ప్రభుత్వం హయాంలో ఏజెన్సీ నిర్వహించిన గణేకంటి రామకృష్ణకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రామకృష్ణారెడ్డి, విజయరామిరెడ్డికి మాటా మాటా పెరగడంతో విజయరామిరెడ్డిపై రామకృష్ణారెడ్డి చేయి చేసుకోవడంతో ఆయన వర్గీయులు కూడా దుర్భాషలతో దాడి చేయగా కిందపడ్డ ఆయన్ను కాళ్లతో చేతులతో దాడి చేశారు. ఈ విషయంపై స్పందించిన విజయరామిరెడ్డి ప్రశాంతంగా ఉన్న మంత్రాలయంలో రాఘవేంద్ర రెడ్డి వర్గీయులు దాడులకు పాల్పడి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, కూర్చొని చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరినా అమానుషంగా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి ధౌర్జన్యాలు జరగలేదని వాపోయారు. దాడి గురించి స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశానని పేర్కొన్నారు. ఈ విషయంపై టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డికి పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకుని వెళ్తామని తెలిపారు. క్రమశిక్షణకు మారు పేరు అయినా తెలుగుదేశం పార్టీలో ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

రామకృష్ణారెడ్డితో పాటు ఐదుగురి పై కేసు నమోదు

మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ కోసం టిడిపి గ్రూపుల మధ్య జరిగిన ఘర్షణలో తన పై దాడి జరిగిందని టిడిపి తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయరామిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐగోపినాథ్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రామకృష్ణారెడ్డి తో పాటు విజయ్ ఉప్పర రాముడు, వరదరాజులు, నక్కీ వెంకటేష్ , మఠం ఉద్యోగి తిమ్మారెడ్డి పిడి గుద్దులతో ఛాతి మీద కొట్టగా , కాళ్లతో చేతులతో కొట్టినారని ఫిర్యాదు రిపోర్ట్ చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాను.

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి

ప్రజాశక్తి - ఆదోని

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి అధికారులను ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశం హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారు మాట్లాడుతూ సమస్యలను పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అధికారులందరూ సీరియస్‌గా తీసుకొని గత స్పందన లాగిన్ ఐడీలతోనే ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఆన్లైన్ సిస్టంలో కూడా లాగిన్ అయ్యి ఫిర్యాదులను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారంపై నేరుగా పర్యవేక్షణ చేసే అవకాశం కూడా వుందని, ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయపు పరిపాలన అధికారి సిఆర్.శేషయ్య, డిఎస్‌పి శివ నారాయణస్వామి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ సత్యవతి, డిఎల్‌డివో నాగేశ్వరరావు, డిఎల్‌పిఓ నూర్జహాన్, గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రవికుమార్, ఆర్డీవో నాగేంద్ర, ఆర్అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, సిడిపిఓ ఉమామహేశ్వరి, ఆర్టీసీ డిపో మేనేజర్ మహమ్మద్ రఫీ ఉన్నారు.



ఎమ్మెల్యే పార్థసారథితో చర్చిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి



ప్రజాశక్తి ప్రత్యేక అనుబంధాన్ని అవిష్కరించిన బివి

ప్రజాశక్తి-గోనెగండ్ల

ప్రజాశక్తి దినపత్రిక ప్రత్యేక సంచికను ఎమ్మిగనూరు సోమప్ప కాలనీలో ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి ఆవిష్కరించారు. ప్రజాశక్తి డివిజన్ ఇన్చార్జి రంగయ్య, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తాలూకా ఉపాధ్యక్షుడు ఎస్‌కె.షబ్బీర్, ప్రజాశక్తి ఎమ్మిగనూరు సీనియర్ రిపోర్టర్ వి.దేవేంద్ర మూర్తి ఎపియుడబ్ల్యుజెఎఫ్ తాలూకా ఉపాధ్యక్షుడు గోనెగండ్ల ప్రజాశక్తి రిపోర్టర్ దండు ఖాజా టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రవిప్రకాష్‌కు ఆహ్వానం పలుతుకున్న సహోద్యోగులు

సహకార బ్యాంకు ప్రత్యేక అధికారిగా రవి ప్రకాష్

ప్రజాశక్తి - ఆస్పరి

ఆస్పరి సహకార బ్యాంకు ప్రత్యేక అధికారిగా రవి ప్రకాష్ నియమించడం జరిగిందని ఇంచార్జి సీఈఓ నరసింహులు తెలిపారు. సోమవారం ఆస్పరి సహకార బ్యాంకు ప్రత్యేకాధికారిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. రవి ప్రకాష్ మాట్లాడుతూ సహకార బ్యాంకులో రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. సభ్యత్వం ఉన్న రైతులు తమ సభ్యత్వాన్ని చేసుకోవాలని సూచించారు. సభ్యత్వాన్ని రెన్యువల్ చేయించుకొని రైతులకు ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు వర్తించవని పేర్కొన్నారు. రవి ప్రకాష్‌కు సహకార బ్యాంకు సిబ్బంది శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

ఘనంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - ఆదోని


ఆదోని పట్టణం మండిగిరిలోని నివాసంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించి ఉన్నత పదవులు అలంకరించి ప్రజా సేవకే అంకితం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ప్రతి ఉద్యోగికి విరమణ తప్పని సరి అని , పదవీ విరమణ అనేది ఒక ఉద్యోగి జీవితంలో ఒక ప్రధాన అంశమని, ఇది వారి కెరీర్ ముగింపును సూచిస్తుందని పెద్ద హరివనం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇంద్రదేవి అన్నారు. మండలం పరిధిలో పెద్ద హరివాణం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 22 సంవత్సరాలుగా సేవలు అందించిన శంకరప్ప సోమవారం ఉద్యోగ విరమణ పొందారు.

ముఖ్య అతిథులుగా కోసిగి మండల విద్యాశాఖ అధికారి నాగేశప్ప, వివిధ పాఠశాలలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని మాట్లాడారు.ఆయన 41 సంవత్సరం ఉపాధ్యాయ వృత్తిలో సేవలు అందించి, ఒక్క పెద్ద హరివణం జెడ్పీ హైస్కూల్లో 22 సంవత్సరాలు పని చేశారన్నారు. ఎప్పుడు ధనం పైన కానీ,ప్రమోషన్లపై ఆశపడిన వ్యక్తి శంకరప్ప అపి ఆయన సేవలను కొనియాడారు. నిర్దిష్ట ఉద్యోగ వృత్తికి చేసిన సేవకు వ్యక్తిని గౌరవించడం , కృతజ్ఞతలు తెలియజేయడం కోసం,ఉద్యోగ విరమణ ఫంక్షన్ సాధారణంగా నిర్వహించబడుతుందన్నారు. వేడుకలో భాగంగా,ఆ వ్యక్తి అన్ని సంవత్సరాల్లో ప్రదర్శించిన ప్రశంసనీయమైన వృత్తిపరమైన పనితీరును గుర్తిస్తూ.దీంతో ఇతరులను మరింత ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమాలు చేస్తారన్నారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైన వృత్తి అని, విద్యార్థులకు మార్గదర్శకులుగా అంకితభావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుంచే ఎందరో మహనీయులుగా ఎదిగారని తెలిపారు. అంతకుముందు ఉద్యోగ విరమణ చేసిన శంకరప్ప, గౌరమ్మ దంపతులను పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయు, బంధుమిత్రులు, తోటి ఉపాధ్యాయులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు,విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



విరమణ పొందిన శంకరప్ప దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వైద్య సేవలు అందించడంలో కలిగే తృప్తి గొప్పది

డాక్టర్ శంకరశర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఒక వైద్యుడిగా ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కలిగే తృప్తి ఎన్ని వేల కోట్లు ఇచ్చినా కలగదని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూలు నగరంలోని ఎన్ఆర్ పేటలో ఉన్న భాష్యం పాఠశాలలో డాక్టర్ శంకర్‌శర్మను ఘనంగా సన్మానించారు. భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ శ్రావణ్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు మాధవితో పాటు పాఠశాల బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ వైద్య రంగంలో విశిష్ట సేవలు అందించి భారతరత్న అవార్డు పొందిన డాక్టర్ బి సి రాయ్ పుట్టినరోజును జాతీయ వైద్యుల దినోత్సవంగా 1991వ సంవత్సరం నుంచి నిర్వహిస్తున్నారని వివరించారు. వైద్యరంగంలో డాక్టర్ బిసి రాయ్ చేసిన సేవలు చిర స్మరణీయమని ఆయన తెలియజేశారు.



డాక్టర్ శంకరశర్మ ను అభినందిస్తున్న భాష్యం స్కూలు యాజమాన్యం

పోలీస్ గ్రీవెన్స్‌ను పూర్తి రోజు కొనసాగించండి

-బాధితులకు అండగా నిలవండి

-రత్నపల్లెలో దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయించండి

-ఎస్‌పికి కెవిపిఎస్ బహిరంగ లేఖ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : భాదిత కుటుంబాలందరికి న్యాయం చేసేలా జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న పోలీస్ గ్రీవెన్స్ ను రోజంతా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. ఆనంద్ బాబు కోరారు. సోమవారం బుధవార పేటలోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్‌జి.కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి ఎ. గురుస్వామి, జిల్లా నాయకులు సుధాకర్ తో కలిసి ఆనంద్ బాబు మాట్లాడి బహిరంగ లేఖను విడుదల చేశారు. సుదూర ప్రాంతాలనుండి తమ బాధలను విన్నవించుకోవడానికి వచ్చిన బాధితులు, మధ్యాహ్నం 1:30కు ఎస్పీ గ్రీవెన్స్ అయిపోయిందని తలుపులు వేయడంతో నిరాశతో వెనుతిరిగి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఉన్న ప్రాంతాలలో న్యాయం జరగక తమ గోడును జిల్లా ఉన్నతాధికారికి విన్నవించుకుందామని వచ్చిన బాధితులకు నిరాశనే ఎదురవుతుందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు వెళ్లినా భోజనానంతరం కూడా వినతులు స్వీకరించేలా ప్రత్యేక గ్రీవెన్స్ అధికారిని నియమించి, బాధితుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. వెల్దుర్తి మండలం రత్నపల్లి గ్రామంలో దళితురాలు హనుమక్క కుటుంబం పై దాడి జరిగి 13 రోజులైనా అరెస్టు చేయడం కాదు కదా కేసు కూడా నమోదు చేయలేదన్నారు. కేసు పెట్టమంటే వెల్దుర్తి ఎస్ఐ సివిల్ పంచాయతీ చేస్తున్నారన్నారు. పంచాయతీ అవసరం లేదన్న బాధితులపైనే తిరిగి కేసు పెడతానని భయపెడుతున్నారని, ఇదెక్కడి న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల ఒకటిన ఉదయాన్నే బాధితుల ఇంటికెళ్లిన పోలీసులు మీ పైన కేసు నమోదు అయిందన్నారు. పోలీస్ స్టేషన్‌కు రండి అని పోలీసులు చెప్పి వెళ్లారని, బాధితులు జిల్లా ఎస్‌పి కలవడానికి వస్తే, దాడి చేసిన వారే ముందు వచ్చి ఎస్‌పికి కంప్లయింట్ చేశారని తెలిసిందన్నారు. ఒకవైపు పోలీసులు అరెస్టు చేయడానికి వస్తారు, అదే పోలీసులే దాడి చేసిన వారిని ఎస్‌పి దగ్గరికి ఫిర్యాదు ఇవ్వడానికి పంపుతున్నారన్నారు. ఇక్కడ చట్టం అవినీతికి పాల్పడితే చట్ట పరిధిలోనే బాధితులను శిక్షించే ప్రయత్నం చేస్తుందన్నారు.

ఎల్ఐసిలో నియామకాలు తక్షణం చేపట్టాలి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ఎల్ఐసిలో దేశవ్యాప్తంగా 2,700 ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఆర్. సునీయ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఎల్ఐసి యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘం అధ్యక్షులు ఎన్. మగ్బూల్ అహ్మద్ సంఘం పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని భారం ఉందని, పాలసీ సేవల్ని మరింత సంతృప్తికర స్థాయిలో అందించేందుకు నూతన నియామకాల అవసరం ఉందని ఒకవైపు అంగీకరిస్తూనే, ఇంత వరకు యాజమాన్యం ఆ దిశలో అడుగులు వేయకపోవడం బాధాకరమని అన్నారు. అధికారుల స్థాయిలో క్రమం తప్పకుండా రిక్రూట్మెంట్ జరుగుతోందని ఆయన గుర్తు చేశారు. మరి 3, 4 తరగతుల సిబ్బంది నియామకాల్లో ఈ నిర్లిప్తత, వివక్షత దేనికని ఆయన ప్రశ్నించారు. 80 శాతం సిబ్బంది సభ్యులుగా ఉన్న తమ యూనియన్ 'ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్' తక్షణం అధికారిక గుర్తింపు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు బ్రాంచ్ అడ్మిస్టేటివ్ మేనేజర్ జయమధురికి మెమొరాండం సమర్పించామని, దీనినే ఎల్ఐసి చైర్‌పర్సన్‌కి కూడా పంపుతున్నట్లు సునీయ కుమార్ వెల్లడించారు. మహిళా కన్వీనర్ అంబుజ జి సింగ్ ప్రతిజ్ఞా పాలన చేయించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు రమేష్, అబ్దుల్ ఘని, తదితరులు పాల్గొన్నారు.

బాలికల విద్యను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - దేవనకొండ

బాలికల విద్యను ప్రోత్సహించేలా ప్రభుత్వ విద్యసంస్థలైన గురుకుల, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లో సీట్లు పెంచాలని, మండల కేంద్రంలో బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్ కోరారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం మండల తహశీల్దార్ ఈశ్వరయ్య శెట్టికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలల్లో చదివించే స్తోమత లేక, తల్లిదండ్రులతో పాటు పిల్లలను ఉపాధికి తీసుకెళ్తే, పిల్లలు కూడా బాలకార్మికులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లాలో ఇప్పటికే విద్యాప్రమాణ స్థాయిలు తగ్గిపోయాయని, నిరక్షరాస్యత ఎక్కువగా ఉందని అన్నారు. నిరక్షరాస్యత తగ్గించేందుకు నూతన విద్యాసంస్థలు ఏర్పాటుకు చర్యలు తీసుకోకుండా ఉన్న విద్యాసంస్థలను, వసతి గృహాలను మూసివేయడం జరుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మధు, భాస్కర్, నాయకులు శశి, మహేష్, రాము, విద్యార్థినీలు తదితరులు ఉన్నారు.

ఎల్లవేళలా ప్రజా సేవకుడిగా ఉంటా

- ఎమ్మెల్యే పార్థసారథి

ప్రజశక్తి - ఆదోని: ఎల్లవేళలా ప్రజలకు సేవకుడిగా ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. సోమవారం ఆదోనిలోని ఆర్‌సిఎం చర్చిలో క్రైస్తవ ఐక్య సమితి ఆధ్వర్యంలో సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి క్రైస్తవున్ని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని మాట ఇస్తున్నానన్నారు. పార్టీల కతీతంగా, మతాలకుతీతంగా సేవా చేయడమే ప్రధాన కర్తవ్యమన్నారు.